## జ్యోతి చిన్నకథల పోటీలలో గెలుపొందిన కథ

# లోకం మరోమారు గెలిచింది

గౌరవ నీయులైన శేఖరుగారికి!

నమస్కారములు. నా దగ్గర నుండి ఉత్తరం చూసి చాలా ఆశ్చర్యపడిపో తున్నట్టున్నారు. క్షమించండి నేను మిమల్ని కొంచెం విసిగించ వచ్చు కాని దయచేసి పూర్తిగా వినండి.

మీకు తెలుసు నేను ఎంత వున్నత కుటుంబం నుండి వచ్చానో. కాలేజీలో చదివే రోజులలో నేను మధు ప్రేమించు కున్నాం. కాని అందరి లాగే మాకూ అంతస్థులు అడ్డం వచ్చాయి కాని నేను ధైర్యం చేసి నాన్నగారిని, అన్నగారిని ఎదిరించి మధుని వివాహం చేసుకున్నాను. మధు చాలా వుదార హృదయుడు. అందు వల్ల తండ్రిని, అన్నని ఎదిరించి వచ్చేనన్న బాధ నన్ను యేమి చేయలేక ఎన్నాళ్ళకి పారిపోయింది మధు అంటుండే వాడు. "జీవిత మన్నాక బాధలు లేకుండా వుంటే యిక మన గొప్పతన మేముం దని." కాని నాకు మట్టుకు మా వివాహం అయిన రెండు సంవత్సరాల దాకా యేబాధ లేక పోయినా మా సంసారం చూస్తే నాకు చాలా గొప్పగానే వుండేది. ఆర్థికంగా వున్నతులు కాక పోయినా పూర్తిగా అధోగతిలో లేము. కట్ట బట్ట తినటానికి తిండి చాలు అనే భారత దేశ స్థితి మా వరకు బాగానే వుండేది.

"క్షమించండి శేఖరుగారు! యిది కొంచెం తల నొప్పి కలిగిస్తున్నా పూర్తిగా చదవ వలసినదని ప్రార్థిస్తున్నాను."

అలా మా వివాహ మయిన రెండు సంవత్సరాల వరకూ బాగానే వుండేది మా పరిస్థితి.

రచన: శాస్త్రి

అప్పుడే మా పెద్దబాబు రవి జన్మిం చాడు! మాకు ఆర్థిక ఇబ్బంది అంటే అర్థమయ్యింది.

చంటి పిల్లవాడికి పాల డబ్బా అసలు ఖరీదు అయిదు రూపాయలైతే, బ్లాక్‌లో ఎనిమిది రూపాయలు. పోనీ మానేద్దా మంటే వీలు కాని దాయె! మరి అటు వంటి మహాను భావులున్నప్పుడు మధ్య తరగతి కుటుంబీకులు. చితికి పోవలసిందే

పెద్ద పెద్ద వాళ్లు యింకా పెద్ద వాళ్లు కావల సింటే. యీ మాటే నేను మధుతో అన్న ప్పుడు చిరునవ్వుతో "ఒకడు బాగు పడ్డా డని మనం యేడిస్తే లాభం యేముంది? మరి ఒకడు బాగు పడాలంటే మరొకడు చెడిపోవక తప్పదు. అందరూ పల్లకి ఎక్కే వారే అయితే మోసే వారెవరు? పిచ్చి దానా!" అంటూ చిరునవ్వుతో నా భుజం తట్టే వాడు. అందుకే అప్పుడు నేనను కొనే దాన్ని "భగవాన్! ఎన్ని జన్మల కయినా మధునే నా భర్తగా ప్రసాదించు తండ్రీ!" అంటూ

నేను మా రెండవ వాడిని కడుపుతో వున్నప్పుడు కాబోలు మీరు నాకు పరిచయ మయ్యారు ఒక రోజు సాయంత్రం నేను పనిలో వుండగా "సుశీలా!" అంటూ కేకేసు కుంటూ వచ్చారు. నేను అలానే వచ్చి చూస్తే యీవిడేనోయ్! మా ఆవిడ అని నన్ను పరిచయం చేశారు. అప్పుడు తెల్సింది నాకు శేఖరుగారు అంటే మధు ప్రాణ స్నేహితుడని.

నాకు రెండవ మారు పురుడు చాలా హడావిడి కల్గించింది. ముఖ్య కారణం మానసిక బలహీనత అని చెప్పింది డాక్టర్ కాని ఆ మానసిక బలహీనత ఎందుకు వచ్చిందో చెప్ప మంటారా? యేమని చెప్పను? మా తండ్రిగారు మరణించారు. ఆ మాట తెలియగానే నా హృదయము బ్రద్దలయ్యింది. గబ గబా యింటికి వెళ్ళ గానే గుమ్మంలోనే ఆడ్డగించింది మా వదిన. నిండు చూలాలు తండ్రి పోయిన దుఃఖంలో వుందన్న మాట కూడా మర్చి పోయి అనరాని మాటలు అంది, కులట నట తన గుమ్మం తొక్కితే పాపమట యేం చెయ్యలేక నిస్సహాయురాలై యిం టికి వచ్చి మధు హృదయం మీద తల ఆన్చి హృదయ విదారకంగా యేడ్చాను.

కాని యేది యేమయినా ఆ పురుడుతో మాత్రం మా ఆర్థిక స్థితి దిగ జారింది. మీరు వచ్చి ఒకటి రెండు మార్లు డబ్బు సర్దబోతే మధు అనే మాటలు జ్ఞాపకం మీకు వుండి వున్నా మరలా చెప్పడం నా విధి.

"ఒరేయ్ శేఖరు క్షమించరా! మన స్నేహం కల కాలం నిలవాలంటే యీ మారు యింట్లో ఆడగ కుండా సహాయం చేయకు"

ఆడదాని హృదయం అతి సున్నితం అంటారు మరి నా విషయం కాదేమో. లేకపోతే నా జీవిత భాగస్వామి నన్ను వదిలి వెళ్ళి పోయాడనే మాట విన్నప్పు డయిన నా హృదయం ముక్కలు చెక్కలు అయి వుండదా?

"దైవోప హతులన్ కడకు పోవు కదా ఆపదల్" అన్నట్టు భగవంతుడు నాకు ఎన్ని కష్టాలు కల్గించాడో నేనింకా ఎలా జీవించేది? దారిద్ర్యం తాండవిస్తుంది. యిద్దరూ చంటి పిల్లలు. ఆ సమయములో

వుడు లా మీరు వచ్చి ధైర్యం చెప్పేదే నన్ను మనిషిని చేశారు. యేదో చిన్న వుద్యోగం కూడా యిప్పించారు, అంతే కాదు! మధ్య మధ్యలో వచ్చి మా ఆలనా పాలనా చూస్తూండేవారు. లేకపోతే మేము ఏ నాడో 'మధు' దగ్గరకు చేరి వుండే వారము.

మీరు పెట్టిన బిక్ష మరువలేనిది యీ వుద్యోగం చేస్తూ నన్నా పిల్లలను పెద్ద వాళ్ళని చెద్దామని ఆశించాను. దానికి మరి ఏమాత్రం తప్పువుంది. దేవుడు మనల్ని ఎందుకు పరీక్ష చేస్తున్నాడు. అర్ధం కావ డం లేదు. కొన్నాళ్ళ దాకా బాగానే వుంది కాని తర్వాత ఆఫీసులో నన్ను చూసి చాటు మాటుగా నవ్వుకోడం గమనించాను. కాని ధైర్యము వీడలేదు పేడలో రాయి వేస్తే మన మీదే చింది పడుతుంది. ఒక రోజు సాయంత్రం అందరూ ఆఫీసు నుండి వెళ్ళిపోతున్నారు. నేనూ బయల్దేరే సమయానికి మేనేజర్ దగ్గరనుండి కబురు వచ్చింది. లోపలికి వెళ్ళాను.

నన్ను కూర్చోమని, మేనేజర్ ప్యూన్ని పిలిచి కాఫీ తెమ్మని డబ్బులిచ్చి పంపాడు. మెల్లగా నాదగ్గరకు వచ్చి 'సుశీలా!' అంటూ చెయ్యి పట్టుకున్నాడు. నాకు వంటి మీద తేళ్లు ప్రాకినట్లయ్యింది దుర్మా ర్గుడా! అని విదిలించుకున్నాను.

"శేఖరంగాడి కంటే తీసిపోనులే!" గార పళ్ళను బయట పెట్టి వెకిలిగా నవ్వుతూ మీదకు వచ్చాడు. నాకు ఎక్కడ నుండి వచ్చిందో తెలీదు గానీ, ధైర్యంగా వాడి లెంపలు వాయించి బయటకువచ్చాను

ఫలితం ఉద్యోగం వూడింది.

చుట్టు ప్రక్కల అమ్మలక్కలు కూడా చాటూమాటు వ్యవహారం మానేసి ముఖం మీద అనేస్తున్నారు "కులట" అని కారణం అడపా తడపా మీరు మా యింటికి రావడమే యేం చెయ్యను మన మనస్సు నిర్మలమని లోకాని కెట్లా చెప్ప గలము. పోనీ! మిమల్ని మా యింటికి రావద్దని చెపుదామని చాలా మార్లు ప్రయ త్నం చేశాను. కాని ఎలాచెప్పేది? యేమని చెప్పేది నాకేం అర్ధం కాలేదు.

కానీ శేఖరాంగారూ! యిన్నాళ్లు నేను ఎందుకు యింత కష్టపడ్డా నంటారు? మీకు తెలుసుకదా! కాని బిడ్డల భవిష్యత్ తీర్చి దిద్దాలనే నా తాపత్రాయం వారి భవి ష్యత్తు నాశనం చెయ్యబోతుంటే యేం చెయ్యను? నిన్న పెద్ద బాబు 'రవి' స్కూలు నుంచి యేడుస్తూ వచ్చాడు. నా కర్ధం కాలేదు. మెల్లగా బుజ్జగించి కార ణం తెలుసుకునే టప్పటికి నా రక్త ప్రసారం ఆగినట్లనిపించింది. యేం చెప్పను శేఖరంగారు! పురుషుడు,, స్త్రీ మధ్య సంబంధం ఒక్కటి తప్పితే యింకేంలేదని తలిచే యీలోకం విషయం యేం చెప్పను? వాడి హృదయం గాయ పడింది. "శేఖరంగారూ మీ నాన్నగారా

అని స్కూలు అంతా యేడిపించారట. యింకా నాకు యేం తోచడంలేదు. అందు వల్లనే యీ నిర్ణయానికి వచ్చాను,

ఆత్మహత్య చేసుకోవడం మూర్ఖత్వ మని నాకు తెలుసు కాని యేం చెయ్యను? నా బిడ్డల భవిష్యత్ నాశనం కాకూడదు. వారికి తల్లి పోయిందనే బాధ యీ వయస్సులో ఎంత కాలం వుండదు. కాని నేను బ్రతికి వుంటే యీ లోకుల బాధ వారికి ఎన్నాళ్లకూ తప్పదు. అందు వల్ల వెళ్లిపోవడానిక్కి నిశ్చయించుకున్నాను.

చివరి కోరిక ఒకటి తీరుస్తారు కదూ! దయచేసి మా బాబుల ఇద్దరిని క్రమశిక్షణలో మెలగే అనాద శరణాలయములో చేర్చండి. అది ఒక్కటే నాకు కాని మధుకి కాని మనశ్శాంతి యిచ్చేది. తెల్లవారితే మళ్ళి వారు పిలచే అమ్మా! అనే మాటలో నా నిశ్చయం మారిపోవచ్చు. మరో జన్మలో కూడా మీ వంటి మిత్రులుగా రావాలని హృదయ పూర్వకంగా అఖిరి సారిగా భగవంతుని ప్రార్థిస్తున్నాను,

కృతజ్ఞలతో

అభాగిని

సుశీల

ఉత్తరం చదివి నిశ్చేష్ఠ దయ్యాడు శేఖర్. వెంటనే తక్షణ కర్తవ్యం గుర్తుకొచ్చింది. ఈపాటికి అంతా అయిపోయి వుండ వచ్చు.

"ఎంతపని చేశావు సుశీలా? లోకం కోసం భయపడి ఆత్మహత్య చేసుకున్నావా? అయినా ప్రస్తుతం నేను మీ కుటుంబానికి చేయగల సేవ ఒకటే మీ యిద్దరు బిడ్డలను వృద్ధిలోకి తేవడం వారి భవిష్యత్ కోసం పాటుపడ్డ మీ దంపతులను గుర్తు చేసుకుంటూ నేనే వారిని పెంచి పెద్ద చేస్తాను. దృఢ నిశ్చయానికి వచ్చి వారింటికి బయల్దేరాడు శేఖరం. అవును లోకం మరో మారు గెల్చింది.

* * *


ఉచితం! ఉచితం!! ఉచితం!!!

## తెల్ల మచ్చలు

కోత, కాలుట, దురద, గజ్జి లేక మరే కారణమువలన ఏర్పడిన తెల్ల మచ్చలకయినా 'స్వీటారి' ఉత్తమ ఔషధము. ఒక పాకెట్ ఉచితం, ఇంగ్లీషులో వ్రాయండి.

SRI KRISHNA CHANDRA VAIDYA (64)

P, O. KATRI SARAI (Gaya)